
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 107 | శనివారం 1 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-








## భోగాపురం విమానాశ్రయం

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# కొత్త రన్‌వే..

ఈ గడ్డపై అడుగుపెట్టడం ఎంతో గర్వకారణం.. ఉత్తరాంధ్ర పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ

రూ.18 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అల్లూరి సీతారామరాజు పేరు ఖరారు

గిరిజన మహిళల థింసా నృత్యం ప్రపంచ రికార్డు సాధించిందన్న ప్రధాని

చంద్రబాబు దార్శనికతను మనస్ఫూర్తిగా అభినందించిన మోదీ




## ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ కొత్త అధ్యాయం

మోదీని విమర్శిస్తుంటే బాధపడ్డా: డిప్యూటీ సీఎం పవన్

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ కీలకమన్న పవన్

దేశాన్ని మోదీ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంస

చంద్రబాబు మార్గనిర్దేశంలో ఏపీ అగ్రగామి రాష్ట్రంగా మారుతుందని ధీమా





## భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్

వైసీపీ ఆసక్తికర ట్వీట్

ప్రాజెక్టుకు పునాది వేసింది జగనే అన్న వైసీపీ

అన్ని అనుమతులు జగన్ హయాంలోనే సాధించామని వెల్లడి

ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర లేదన్న వైసీపీ

### ప్రతిపక్షాల హేళనలకు

## అభివృద్ధితో సమాధానమిచ్చాం

భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ విమానాశ్రయం సింహద్వారంలా నిలుస్తుందన్న రామ్మోహన్ నాయుడు

ఉత్తరాంధ్రలో ప్రగతి పరుగులు పెడుతోందని వ్యాఖ్య



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితమైన చారిత్రాత్మక ఘట్టంతో ఇప్పుడు ప్రపంచం మొత్తం ఉత్తరాంధ్ర వైపు చూస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. విమానాశ్రయ ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షాల హేళనలకు తమ అభివృద్ధి పనులతోనే సమాధానమిచ్చామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం ఒక బలమైన సింహద్వారంలా నిలుస్తుందని, దీని ద్వారా రాబోయే రోజుల్లో వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. "ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని కేవలం ఎర్రబస్సులు మాత్రమే తిరిగే వెనుకబడిన ప్రాంతం అని కొందరు అవహేళన చేశారు.

## విజయవాడ రైల్వే

# అభివృద్ధే లక్ష్యం

"8 ఆర్వోబీలు, అమృత్ భారత్ ప్రాజెక్టులపై కేంద్రాన్ని కోరతాం"

సౌత్ కోస్టల్ రైల్వే జీఎంను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్



అంకుశం ప్రతినిధివిజయవాడ ఆగస్టు 1

విజయవాడ నగరంలో రైల్వే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, నగరాన్ని దేశంలోనే ఆదర్శ రైల్వే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ మాథుర్‌ను కలిసి విజయవాడతో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన కీలక రైల్వే సమస్యలను వివరించారు.. అనంతరం ఎంపీ చిన్ని మీడియాతో మాట్లాడుతూ విజయవాడ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంపై జీఎంతో విస్తృతంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. ముఖ్యంగా ఎర్రకట్ట వంతెన పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల ప్రజలకు అత్యంత కీలకమని, అలాగే గుణదల ఎల్‌సీ-8 వద్ద ఆర్వోబీ నిర్మాణం కూడా అత్యవసరమని స్పష్టం చేసినట్లు చెప్పారు. విజయవాడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు టెండర్లు పిలిచినా స్పందన రాకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్న ఎంపీ, ఈ ప్రాజెక్టు వేగవంతం అయ్యేలా కేంద్ర రైల్వే శాఖతో - మిగతా2లో

అంకుశం
సాయంకాలం దినపత్రిక
శనివారం 1 ఆగస్టు 2026

# పోలీస్ స్పెషల్ బ్రాంచ్ నిఘా సేవలు వినియోగించుకోవాలి







**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 01 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోభ్రూణ హత్యల నిరోధానికి, నిఘా ఉంచేందుకు స్కానింగ్ సెంటర్ ల మీద ఆరోపణలు విచారించేందుకు పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సేవలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భ్రూణహత్యల నిషేధ చట్టం అమలు కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని (పిసిడపీఎన్డిటి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంకి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ) జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సత్యవాణి, ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిసిడపీఎన్డిటి చట్టం అమలును సమీక్షిస్తూ జిల్లాలో రోజురోజుకు క్షీణిస్తున్న లింగ నిష్పత్తి ఉన్న ఎల్లనూరు, వజ్రకరూరు మండలాల్లో జరిగిన అబార్షన్లు వివరాలను పరిశీలించి, ఆయా మండలాల్లో ప్రత్యేక శ్రద్ధతో అబార్షన్లకు కారణాలను విశ్లేషించాలని, సంబంధిత నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారీగా గుర్తించి అవగాహన శిబిరాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో ఆడ సంతానం తక్కువగా నమోదు అవుతున్న దానికి కారణాలను గుర్తించాలని ఆదేశించారు. నిజంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరిగి అబార్షన్లు జరిగి ఉంటే వివరాలు సేకరించి లింగ నిర్ధారణ జరిగిన స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి అనేది లోతుగా పాతుకుపోయిన ఒక మోసం, తదితర పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్, ఫోక్సో కోర్ట్ జడ్జి, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, గైనకాలజిస్ట్ డా.సుచిత్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భానుజా, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారులు వేణు గోపాల్, విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారు ఆశారాణి, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పీవోకేలో పాకిస్థాన్ దమనకాండపై భారత్ సీరియస్

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ సాగిస్తున్న దారుణాలపై విదేశాంగ శాఖ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పీవోకేలో జరుగుతున్న దారుణాలపై అంతర్జాతీయ సమాజం దృష్టి సారించి, పాకిస్థాన్‌ను జవాబుదారీ చేయాలని భారత్ డిమాండ్ చేసింది. పీవోకేలో శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపుతోందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. పాక్ సైన్యం అణిచివేత చర్యల కారణంగా పీవోకేలో ఇప్పటికే 40మందికిపైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, ఎంతోమంది తీవ్రంగా గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న పౌరులను పాక్ రక్షణ మంత్రి 'శత్రువులు'గా ముద్రవేయడం, అమాయక ప్రజలపై పాక్ యంత్రాంగానికి ఎంత చిన్నచూపు ఉందో బట్టబయలైందని రణధీర్ జైశ్వాల్ విమర్శించారు. పాకిస్థాన్ యంత్రాంగం ద్వారా శిక్షణ, నిధులు, ఆయుధాలు పొందిన ముజాహిద్దీన్లు ఇప్పుడు తమకే ఎదురుతిరుగుతున్నారని పాక్ ప్రధాని రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు అంగీకరించారని ఆయన చెప్పారు. "మీరు, మనమందరం చూసినట్లుగా పాకిస్థానీ ప్రభుత్వం పీఓకేలో శాంతియుత పౌరులపై క్రూరమైన బలప్రయోగాన్ని కొనసాగిస్తోంది. ఈ అణచివేత కారణంగా 40 మందికి పైగా అమాయక ప్రజలు మరణించారు. ఇంకా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. నిరసన చేస్తున్న పౌరులను పాక్? రక్షణ మంత్రి శత్రువులుగా ముద్ర వేసినప్పుడు, పీఓకేలోని అమాయక ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సంపూర్ణ ధిక్కారం బట్టబయలైంది." అని జైస్వాల్ అన్నారు.

పీఓకేలో నిర్వహిస్తున్న ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించడాన్ని ప్రతిబింబిస్తున్నాయని వీజూూ ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్? అన్నారు. అణచివేతను ఎదుర్కొంటున్న వారు ఈ హింసపై స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కోరారని గుర్తు చేశారు. "అక్కడ నిర్వహించే ఎన్నికలు పాకిస్థాన్ ప్రభుత్వానికి అవమానకరమైన తిరస్కారంగా నిలుస్తున్నాయి. హింసాత్మక పాలనను ఎదుర్కొంటున్న ప్రజలు, అంతర్జాతీయ సంస్థలను విచారణ కోసం అభ్యర్థించారు. ఈ చట్టవిరుద్ధమైన హత్యలపై స్వతంత్ర దర్యాప్తు జరగాలి. పాకిస్థాన్ చర్యలను అంతర్జాతీయ సమాజం నిశితంగా పరిశీలించి, దాని దురాగతాలకు జవాబుదారీగా నిలబెట్టాలని మేము కోరాము." అని ఆయన అన్నారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదంపై అక్కడి ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు రాణా సనావుల్లా ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా రణ్?ధీర్? జైస్వాల్? స్పందించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు పాక్ గతంలో ముజాహిదీన్లకు శిక్షణ ఇచ్చి, ఆయుధాలు సమకూర్చిందని జైస్వాల్ అన్నారు. వారే ఇప్పుడు తమ తుపాకులను సొంతం దేశంపై గురిపెట్టారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. హింస పేట్రేగిపోవడంతో అంతర్జాతీయ సంస్థలు స్వతంత్ర దర్యాప్తు చేయాలని అక్కడి ప్రజలే కోరుకుంటున్నారని చెప్పారు. "పాకిస్థాన్ ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, నిధులు సమకూర్చి, ఆయుధాలు ఇచ్చి భారతదేశానికి పంపిన ముజాహిదీన్‌లే ఇప్పుడు తమ తుపాకులను దేశం వైపే తిప్పుకుని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారు. ఈ విషయాన్ని పాక్? ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల ప్రత్యేక సహాయకుడు బహిరంగంగానే అంగీకరించారు." అని వీజూూ ప్రతినిధి అన్నారు. అంతకుముందు జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన సనావుల్లా, పీఓకేలోని నిరసనకారులు ఒకప్పుడు తాము ముజాహిదీన్‌లుగా శిక్షణ ఇచ్చిన వారేనని అన్నారు. వారిని పోరాడటానికి పంపామని, కానీ ఈ రోజు వారు మా మెడలకు చుట్టుకున్నారని అంగీకరించారు.

పాకిస్థాన్? ఆక్రమిత కశ్మీర్?లోని ప్రజలు విస్తృతమైన ఎన్నికల అవకతవకలపై ఫిర్యాదు చేస్తున్నారు. రిగ్గింగ్, రాజకీయ జోక్యం, ప్రజాస్వామ్య హక్కులను క్రమపద్ధతిలో అణచివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో క్షీణిస్తున్న మానవ హక్కుల పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోవాలని యునైటెడ్ కాశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ (ఖఖూచీూ) కూడా పిలుపునిచ్చింది. యూరోపియన్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్, స్వీడన్, నార్వే, రష్యా, చైనా, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు, ప్రపంచ మీడియాకు ఖఖూచీూ విజ్ఞప్తి చేసింది. జీవన వ్యయాలు పెరగడం, పరిపాలనపరమైన సమస్యలు, మైనార్టీలపై రాజకీయ వివక్ష తదితర అంశాలకు నిరసనగా గత నెల నుంచి పీవోకేలో ఆందోళనలు మిన్నంటుతున్న సంగతి తెలిసిదే. ది జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) దీనికి నాయకత్వం వహిస్తోంది.

## ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తగ్గనున్న వర్షాలు

రైతులు పంటలు వేసే వేళ భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తన నెలవారీ అంచనాలు వెల్లడించింది. మలిదశ రుతుపవన వర్షాలు సాధారణంగా కంటే తక్కువగా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అంటే ఆగస్టు, సెప్టెంబర్? వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదువుతుందని అంచనా వేసింది. ఆగస్టు–సెప్టెంబర్ కాలంలో దేశవ్యాప్త వర్షపాతం దీర్ఘకాలిక సగటు (ఎల్పీఏ)లో 94 శాతం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఒక నెల లేదా సీజన్‌లో నమోదైన వర్షపాతాన్ని, సాధారణంగా 30 నుంచి 50 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి సగటుగా లెక్కించడాన్ని ఎల్‌పీఏ అంటారు. 1971 నుంచి 2020 వరకు చారిత్రక డేటా ప్రకారం, ఆగస్టు–సెప్టెంబర్ కాలానికి దేశవ్యాప్త సగటు వర్షపాతం (ఎల్?పీఏ) 422.8 మి.మీ.గా ఉంది.

**ప్రాంతాలవారీగా ప్రభావం ఎలా ఉంటుందంటే?**

వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర మాట్లాడుతూ, "ఆగస్టు–సెప్టెంబర్ కాలంలో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. అయితే దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, మధ్య భారతదేశం, వాయువ్య భారతదేశంలోని ఉత్తర ప్రాంతాలు, తూర్పు, ఈశాన్య భారతదేశాల్లో మాత్రం సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది" అని తెలిపారు.

అయితే, దేశవ్యాప్తంగా ఆగస్టు నెలలో కూడా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. 1971–2020 గణాంకాల ప్రకారం, ఆగస్టు నెలలో దేశంలో వర్షపాతం ౹ూాూ 254.9 మి.మీ.గా ఉంది. ప్రస్తుతం, జూన్, జులై నెలల మధ్య కాలానికి సంబంధించి 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నెలాఖరు నాటికి ఈ లోటు 35.4 శాతంగా ఉండేది. అయితే, జులైలో మంచి వర్షపాతం నమోదవ్వడం కారణంగా ఈ వర్షపాత లోటు తగ్గిందని డాక్టర్ మహాపాత్ర తెలిపారు. "జులై నెల సాధారణ సగటు

## ధర్మవరం 37వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 1** పెన్షన్లు అందజేసిన వార్డు సెక్రటరీ నలపరెడ్డి,టీడీపీ ఇంచార్జ్ చారుగుండ్ల ఓం ప్రకాష్ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న నాయకులు అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని వెల్లడి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ కొత్త నెల సందర్భంగా నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం 37వ వార్డు సెక్రటరీ నలపరెడ్డి,టీడీపీ ఇంచార్జ్ చారుగుండ్ల ఓం ప్రకాష్ లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి పారదర్శకంగా చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమం లో బ్రెడ్లు అందజేసిన రేయాన్స్ రెడ్డి



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 1** శనివారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ధర్మవరం పార్థ సారధి నగర్ కు చెందిన రియాన్స్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దాత్రుత్వశీతో అనాధ ఆశ్రమం లో బ్రెడ్ పండ్లు అందజేశారు ఈ కార్యక్రమం లో చెవిరెడ్డి మరియు లక్ష్మి, శ్రీనాధ్ రెడ్డి కాంతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు దాతలకు ఆశ్రమం లో ని వారు కృతజ్ఞతలు తెలియజేసారు

## విజయవాడ రైల్వే అభివృద్ధే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి



ప్రత్యేకంగా చర్చిస్తామని వెల్లడించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మరింత అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రిని అన్ని ఎంపీలు కలిసి కోరనున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విజయవాడ––బెంగళూరు (గుత్తి మీదుగా) కొత్త రైలు సేవ ప్రారంభించాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొండపల్లి రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చి అభివృద్ధి చేయాలని జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే మరియు ప్రధానమైన స్టేషన్లలో విజయవాడ ఒకటనీ,,ఇది దేశంలోని నలుమూలలను కలిపే ప్రధాన రైల్వే మార్గాలకు కేంద్ర బిందువుగా ఉందని చిన్ని పేర్కొన్నారు.

## మహబూబ్ బాషా ఎంతో నిబద్ధతతో పని చేశారు

**అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఎస్. మహబూబ్ బాషాకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘన సన్మానం**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 1** అనంతపురం జిల్లాలో వివిధ హోదాల్లో పోలీస్ శాఖలో మహబూబ్ బాషా ఎంతో నిబద్ధతతో పనిచేసే పోలీసు శాఖ ప్రతిష్ట పెంచారని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు?విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి, అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎస్. మహబూబ్ బాషా గారిని స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... మహబూబ్ బాషా గారు జిల్లాలో ఎంతో నిబద్ధతతో పని చేశారని అభినందించారు. పదోన్నతిపై చిత్తూరు జిల్లాకు వెళ్తున్న వారికి శు భాకాంక్షలు తెలుపుతూ, ఉన్నత పదవిలో కూడా మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదనపు ఎస్పీకు ?శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించి ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థిని ల కోసం

**త్రాగునీటి ట్యాంకులను అందజేసిన ధర్మవరం దాతలు**



**,అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 1** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో విద్యార్థిని లకు పరిశుభ్ర మైన త్రాగు నీటి కోసం నీటి ట్యాంకులను స్థానిక దాతలు సన్ ఫీస్ట్ బిస్కెట్ డీలర్ సూర్య నారాయణ మరియూ ఏ.నారాయణ రెడ్డి తదితరులు ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి కి శనివారం ఈ దాతలు అందజేశారు. వీటిని పరిశుభ్ర మైన ప్రదేశం లో ఉపయోగించాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు సునీత ప్రభాకర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వనిత వాణి మాట్లాడుతూ రూ 40 వేలు విలువ కల ఈ త్రాగు నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి వాటికీ కొళాయిలు వేస్తూ పైపు లైన్ వేసి నందుకు అందజేసిందుకు దాతలు సూర్య నారాయణ ఏ. నారాయణ రెడ్డి కి ప్రిన్సిపాల్ వనిత వాణి కృతజ్ఞతలు తెలియజేసారు

## కరువు కోరల్లో రైతన్న.. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్**

**ఫోటో ఎండిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు**



**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్ట్ 01 :** అనంతపురం జిల్లాలో ఈ ఏడాది వర్షాభావం తీవ్రంగా ఉండటంతో పాటు తుంగభద్ర డ్యామ్ నుంచి హెచ్ఎల్‌సీకి సాగునీరు అందకపోవడంతో జిల్లావ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు గ్రామంలో ఎండిపోయిన కంది తదితర పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. జూన్ మొదటి వారంలో అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి పంటలు సాగు చేసిన రైతులు వర్షాలు కురవక పంటలు ఎండిపోవడంతో తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు. పంటలు కళ్లముందే ఎండిపోవడం రైతు కుటుంబాలను తీవ్ర ఆర్థిక, మానసిక వేదనకు గురిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయడం, కొత్త వడ్డీ లేని రుణాలు అందించడం, పశువులకు మేత, తాగునీటి ఏర్పాట్లు చేయడం, ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని కోరారు. రైతు బతికితేనే గ్రామం బతుకుతుందని, కష్టకాలంలో రైతులను అన్ని విధాలా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని డి. జగదీష్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రైతులను ఆదుకునే అత్యవసర చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, పార్టీ సహాయ కార్యదర్శి నాగేంద్ర, పార్టీ నాయకులు సూరి, బసవరాజు,సుల్తాన్,హుసేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# 44వ జాతీయ రహదారి రాప్తాడు జంక్షన్‌లో తీవ్ర ట్రాఫిక్ జామ్





**దాదాపు అరగంట పాటు నిలిచిపోయిన వాహనాలు**
**సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు**
**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 1** అనంతపురం జిల్లాలో హైదరాబాద్ – బెంగళూరులను అనుసంధానించే 44వ జాతీయ రహదారిపై అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం 4.40 గంటల సమయంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడి భారీ వాహనాలు, కార్లు, కియా ఫ్యాక్టరీకి వెళ్లే బస్సులు దాదాపు అరగంట సేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన అనుభవించారు. ?44వ జాతీయ రహదారి కావడంతో నాలుగు వైపులా వాహనాల రాకపోకలు ఎల్లప్పుడూ వేగంగా వెళ్తుంటాయి. ఈ క్రమంలో రాప్తాడు గ్రామంలోకి వెళ్లే ద్విచక్ర వాహనదారులు, సమీపంలోని పెట్రోల్ బంకుకు వెళ్లే వాహన యజమానులు ఈ జంక్షన్ వద్ద రహదారి దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సిగ్నల్స్ లేవు... ప్రాణాలకు రక్షణ లేదు!**

అత్యంత రద్దీగా ఉండే ఈ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద కనీసం ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ కూడా లేకపోవడం పట్ల స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికులు గాయాలపాల వుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది ఇప్పటికే దాదాపు పది మంది వరకు తీవ్ర గాయాలపాలయ్యారు.

**తక్షణమే చర్యలు చేపట్టాలి:**

44వ జాతీయ రహదారి రాప్తాడు జంక్షన్ వద్ద తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని రాప్తాడు ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

**మోడల్ స్కూల్ కు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి**
**మోడల్ స్కూల్ అనుబంధంగా ఉన్నటువంటి హాస్టల్లో నీటి కొరతను అరికట్టాలి**




**అంకుశం న్యూస్ విడపనకల్ ఆగస్టు 01 :** నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న విడపనకల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు హాస్టల్ వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేయాలని మోడల్ స్కూల్ కు కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథరెడ్డి పేర్కొన్నారు.సోమవారం విడపనకల్ మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ వైయస్సార్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని విడపనకల్ గ్రామానికి చెందిన సుస్మిత,సోఫియా స్థానిక మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు వారు గురువారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో అదే మోడల్ స్కూల్ కు చెందినటువంటి మరొక విద్యార్థి బ్లేడుతో సుస్మిత,సోఫియాలపై బ్లేడుతో దాడి చేసి గొంతు కోయడానికి ప్రయత్నించింది,బ్లేడు సరిగా తెగకపోవడంతో ఇద్దరి గొంతు కింద స్వల్ప గాయమై ప్రమాదం తృటిలో తప్పింది,మరి ఇంతటి అఘాయిత్యం జరిగినప్పటికీ తల్లిదండ్రులకు అక్కడున్నటువంటి వార్డెన్ సమాచారం కూడా ఇవ్వనటువంటి పరిస్థితి, అక్కడున్న వార్డెన్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్, కలిసి సమస్యను తారుమారు చేయడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు, ఇంతటి అఘాయిత్యం జరిగిన కనీసం విద్యార్థులకు హాస్పిటల్ కి కూడా తీసుకు వెళ్ళలేనటువంటి పరిస్థితి అక్కడున్నటువంటి వార్డెన్ ప్రిన్సిపల్ కనపరిచారు, చివరికి తల్లిదండ్రులు వేరొకరి ద్వారా సమస్యను తెలుసుకొని అక్కడున్నటువంటి ప్రిన్సిపల్ ను,వార్డెన్ ను తల్లిదండ్రులు అడగగా అక్కడి వార్డెన్ నల్లమ్మ మీ పిల్లల ప్రాణాలు పోలేదు కదా ఏదో చిన్న గీత పడింది అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు వాపోతూ అక్కడ చదవాలంటేనే విద్యార్థులు వారి తల్లిదండ్రులు భయాందోళన గురయ్యే పరిస్థితి మోడల్ స్కూల్ లో కనబడుతోంది, అలాగే హైవేకు నాలుగు అడుగుల దూరంలో ఉన్న స్కూలుకు కాంపౌండ్ వాల్ కూడా లేని పరిస్థితి, అర్ధరాత్రి ఏదైనా అఘాయిత్యం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు, మోడల్ స్కూల్లో మరియు హాస్టల్లో సీసీటీవీ ఫుటేజ్ కూడా పనిచేయకపోవడం గమనార్హం, అలాగే విద్యార్థులు హాస్టల్లో నీటి సదుపాయం లేక త్రాగడానికి నీరు కావాలంటే తిరిగి స్కూలుకు వెళ్లి నీరు పట్టుకొని రావాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఈ హాస్టల్లో నెలకొంది, అర్ధరాత్రి సమయంలో కొండ ప్రాంతంలో ఉన్నటువంటి ఈ హాస్టల్ ఎన్నో ప్రమాదాలకు నిలయంగా మారింది , మరి శు క్రవారం ఈ వార్త వెలుగులోకి రావడం వల్ల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) వైయస్సార్ ఎస్ యు విద్యార్థి సంఘాలు వెళ్లి మోడల్ స్కూల్ ఎదుట బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. ఎం. హారూన్ రషీద్, నియోజకవర్గ నాయకులు రాజేష్,ప్రవీణ్,తిరుమలేష్,పవన్ బాబు,నాని, వైయస్సార్ ఎస్ యు ఉరవకొండ నియోజకవర్గం పురుషోత్తం, ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి,ప్రిన్స్,అన్వర్,శ్యామ్ కుమార్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం విద్యార్థినిల ప్రాణాలతో చెలగాటం

**విడపనకల్ మోడల్ స్కూల్ హాస్టల్ ఘటనపై ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి ఆగ్రహం**



**అంకుశం న్యూస్ విడపనకల్ ఆగస్టు 01:** విధులలో నిర్లక్ష్యంతోనే విద్యార్తినీల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, విడపనకల్ మోడల్ స్కూల్ హాస్టల్ ఘటనపై ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విడపనకల్ మండలంలోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో శుక్రవారం వెలుగులోకి వచ్చిన ఇద్దరు విద్యార్థినులు గొంతు కోసేందుకు తోటి విద్యార్థిని ప్రయత్నించిన ఘటనపై ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కరణం భీమిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేసి ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారులను,అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎంపీపీ,సంఘటన జరిగిన వెంటనే విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.ఈ ఘటనపై నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.అలాగే రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న బాలికల హాస్టల్‌కు తగిన భద్రతా సిబ్బంది,ముఖ్యంగా వాచ్‌మెన్‌లు లేకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.విద్యార్థినుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని,హాస్టల్‌లో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని విద్యాసంస్థల్లో పటిష్టమైన పర్యవేక్షణ, భద్రతా చర్యలు తల్లిదండ్రులతో సమన్వయం ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగేంద్ర,గిరిబాబు,సుంకన్న,ఉలిగన్న తదితరులు పాల్గొన్నారు.

## దర్శినమల గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 1** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ధర్మవరం నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ మండలం దర్శినమల గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు సాకే చంద్రతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర పింఛన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ పరిస్థితులు, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు లబ్ధిదారులకు ప్రతి నెలా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, వృద్ధులు మరియు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే భరోసాకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, నారా కొండయ్య చౌదరి, ధనుంజయ, హరి యాదవ్, నేలకోట రాము, నడిమి గడ్డిపల్లి నరేష్, ప్రవీణ్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలకు మొదటి టీకా ముర్రుపాలే: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 1** పిల్లలకు ముర్రుపాలే మొదటి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని ఇస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి తెలిపారు. శనివారం రాప్తాడు-2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాల' సమావేశంలో ఆమె మాట్లాడారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడటమే కాకుండా తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తాయని పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు బాలామృతం, పాలు, గుడ్డు, ఆకుకూరలు మెత్తగా చేసి ఇవ్వాలని తెలిపారు. బయటి జంక్ ఫుడ్స్, చాక్లెట్లు బంద్ చేసి.. చిరుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ లడ్డూల వంటి పౌష్టికాహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందిని, సరస్వతి, సంజీవమ్మ, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సావిత్రి, భారతి, ముత్యాలమ్మ, హెల్పర్ సుశీల, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థి విభాగం అధ్యక్షులు రాచకొండ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 01:** రావులపాలెం,యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం లభించడం హర్షం వ్యక్తం చేసిన యువ నాయకులు. కొత్తపేట నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు రాచకొండ సతీష్.విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో ఈ చట్టానికి ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, విద్యార్థుల తరపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చట్టం దేశంలోని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తూ, అక్రమాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈసందర్భంగా శనివారం నాడు రావులపాలెంలో రాచకొండ సతీష్ మాట్లాడుతూ.. కొన్ని లక్షల మంది విద్యార్థుల కలలు,ఎన్నో కుటుంబాల ఆశలు, సంవత్సరాల కష్టం ఇవన్నీ ఒక పేపర్ లీక్‌తో క్షణాల్లో కూలిపోతాయని పేపర్లు అమ్ముకుని డబ్బు సంపాదించే వారికి అది కేవలం ఒక వ్యాపారం కావచ్చు కానీ ఆ పేపర్ కోసం ఎదురుచూసే లక్షలాది మంది విద్యార్థులకు వారి భవిష్యత్తని ఆయన అన్నారు.వారి జీవితం కొద్దిమంది స్వార్థం కోసం లక్షలాది మంది విద్యార్థుల ఆశలను బలి చేయడం క్షమించరాని నేరమని ఇలాంటి అక్రమాలకు కఠినంగా అడ్డుకట్ట వేస్తూ యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం లభించడం నిజాయితీగా కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి రక్షణ కవచంలా నిలుస్తుందని సతీష్ పేర్కొన్నారు. కష్టానికి విలువ, ప్రతిభకు గౌరవం దక్కేలా పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా మార్చే దిశగా ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయంమని హర్షం వ్యక్తంచేశారు.

## జానకంపల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్,బుక్కపట్నం,ఆగస్టు:1:** సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం,జానకంపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పింఛను నగదును అందజేశారు.ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి పింఛను సొమ్మును పంపిణీ చేశారు.జనకంపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్లు అందాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో, పారదర్శకంగా ఇంటి వద్దకే పింఛను సొమ్మును అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.పింఛన్ల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా,సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి,వారి యోగక్షేమాలను,స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య,స్థానిక మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న ఎస్సై నరేష్, రెడ్డి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 01:** ఆలమూరు మండలం వరద ప్రభావిత లంక గ్రామాలను పర్యవేక్షిస్తూ గ్రామల ప్రజలకు సూచనలు జాగ్రత్తలు తెలియజేస్తున్న స్థానిక ఎస్సై నరేష్ బడుగువానిలంక, మూలస్థానం, రావులపాలానికి సంబంధించిన తోకలంక, పలు గ్రామాలలో ప్రమాదకరమైన ప్రదేశాలలో ప్రమాద హెచ్చరికల ఫ్లెక్సీలను ఎస్సై నరేష్ ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ వరద నీటి ప్రవాహం ఉద్రికత ఎక్కువ కావడంతో లంకల్లోకి వెళ్లే కూలీలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా స్కూల్ పిల్లలు కాలేజీ విద్యార్థులు ఆగతాయిలు ప్రమాదకరమైన హెచ్చరికలు ప్రదేశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి రావులపాలెం ఎస్సై రెడ్డి. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

